# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| ఆదివారం | 13 ఏప్రిల్ , 2025 | పేజీలు :08 |
|---|---|---|


## ఘనంగా హనుమన్ జయంతి ఉత్సవాలు



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియోజకవర్గం ప్రాంతంలోని పలు దేవాలయాల్లో హనుమన్ జయంతి ఉత్సవాలను భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. గోదావరిఖనిలోని శ్రీకోదండ రామాలయంలో జరిగిన ఉత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ పాల్గొని పూజలు చేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. అన్ని దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పలుచోట్ల హనుమన్ శోభాయాత్రను చేపట్టారు.

### గ్రామపంచాయతీల పురోగతిలో
# ‘గుండంపల్లికి 5వ స్థానం’

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో 2022–23 సంవత్సరానికి దేశంలోని గ్రామపంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంగళవారం విడుదల చేసిన పంచాయతీ పురోగతి సూచికలో తెలంగాణ రాష్ట్రం నుండి నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామం ఐదవ స్థానం సాధించింది.



2 లో



2 లో

## జమ్మికుంటలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



కానరాని పారిశుద్ధ్యం పనులు

నిధులు, కార్మికులు లేక ఇబ్బందులు

# పంచాయతీలపై నిర్లక్ష్యం




2 లో

## కొండగట్టు... సింధూరమయం



2 లో

# గ్రామపంచాయతీల పురోగతిలో 'గుండంపల్లికి 5వ స్థానం'

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన లో 2022–23 సంవత్సరానికి దేశంలోని గ్రామపంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంగళవారం విడుదల చేసిన పంచాయతీ పురోగతి సూచికలో తెలంగాణ రాష్ట్రం నుండి నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామం ఐదవ స్థానం సాధించింది.పేదరిక నిర్మూలన,గ్రామంలో జీవనోపాధి,వైద్యం,త్రాగు నీరు.పచ్చదనం పరిశుభ్రత తదితర అంశాలలో పంచాయతీల పనితీరు మదింపు చేసి ఆ ప్రకారం ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామ పంచాయతీలకు సముచిత స్థానం కల్పిస్తారు.ఇందులో భాగంగా దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామ పంచాయితీ ఐదవ స్థానంలో నిలిచింది.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు,పురోగతికి సంబంధించిన తొమ్మిది కొలమానాలలో గుండంపల్లి గ్రామపంచాయతీ ముందంజలో నిలవడానికి మండల ప్రత్యేక అధికారి (గ్రామ ప్రత్యేక అధికారి) గోవర్ధన్ కృషి అనిర్విచనీయం..

**బదిలీపై వచ్చిన తొమ్మిది నెలల్లోనే..**

మండల ప్రత్యేక అధికారిగా గోవర్ధన్ బదిలీపై దిలావర్పూర్ మండలంలో బాధ్యతలు చేపట్టిన 9 నెలల్లోనే మండలంతోపాటు,గుండంపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా తన మార్క్ చూపిస్తు గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టారు.

**స్టీల్ బ్యాంక్ తో మొదటుపెట్టి..**

దిలావర్పూర్ మండల ప్రత్యేక అధికారిగా ఇదివరకు పని చేసిన ఎంపిఓ అజీజ్ ఖాన్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుండంపల్లి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభించారు.దానిని కొనసాగిస్తూ ఎంపిఓ గోవర్ధన్ గ్రామ ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తూ స్టీల్ బ్యాంక్ వాడకాన్ని ముందుకు తీసుకువెళ్లారు.శుభకార్యాలకు,ఫంక్షన్లకు పేపర్ ప్లేట్స్ బదులు గ్రామస్తులు స్టీల్ ప్లేట్లు వాడేలా చర్యలు తీసుకొని అందులో విజయవంతమయ్యారు.అంతేకాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించేలా పంచాయతీ సిబ్బందికి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తూ పలు సలహాలు సూచనలు ఇస్తూ సేకరించిన చెత్తతో వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారు చేసేలా పంచాయతీ సిబ్బందికి ప్రోత్సాహాన్ని అందించారు.అందులో భాగంగా తయారైన వర్మి కంపోస్ట్ ను స్థానిక రైతులకు అమ్ముతూ గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్చేలా ఎంపీఓ గోవర్ధన్ కృషి చేశారు.

**గ్రామంలో పచ్చదనం..**

దిలావర్పూర్ మండలంతో పాటు ప్రత్యేకంగా గుండంపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ఎంపీఓ గోవర్ధన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రజలకు అనునిత్యం వారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతోనే గ్రామంలో పచ్చదనం సాధ్యమైందని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు,ఇంటింటికి మొక్కలను పెంచేలా ఎంపీఓ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

అంతేకాకుండా గ్రామస్తుల ఆరోగ్యం పై వారు ప్రత్యేక శ్రద్ధ వహించేలా పంచాయతీ సిబ్బందికి ప్రతినిత్యం అప్రమత్తం చేస్తున్నారు.అందులో భాగంగా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకునేలా చర్యలు తీసుకోవడంతో పాటు,గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలలో సాధారణ డెలివరీ అయ్యేలా పంచాయతీ కార్యదర్శి,అంగన్వాడీలు,ఆశ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేస్తున్నారు.ఉపాధి హామీ పనలతో ప్రతి ఒక్కరికి పని కల్పించేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ చర్యలు తీసుకోవడంతో ఉపాధిహామీ కూలీలకు సరైన పని కల్పిస్తూ గ్రామంలో అవసరమైన పనులు చేయించడంలో ఎంపీఓ గోవర్ధన్ ముందు వరులో నిలుస్తున్నారు.సామాజిక భద్రత,మహిళలకు అనుకూలమైన విధానాలతో మహిళలు స్వయం సహాయక బృందాల ద్వారా ఉపాధి పొందేలా ప్రత్యేక గ్రామ సభలను ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి మహిళలు స్వయంగా వ్యాపారవేత్తలుగా ఎదిగేలా కృషి చేస్తున్నారు.దీంతో గుండంపల్లి గ్రామపంచాయతీ పురోగతి సూచీ లో ఐదవ స్థానంలో నిలిచింది.ఎంపీఓ మండలంలో తనదైన ముద్రవేస్తూ మండల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి గత గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ ఉత్తమ పంచాయతీ అధికారిగా అవార్డును సైతం అందజేశారు.

**మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యం...**

ఎంపీఓ గోవర్ధన్ కేంద్ర గ్రామ పంచాయతీ శాఖ వెల్లడించిన పురోగతి సూచీలో గుండంపల్లి గ్రామం నిలవడం సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు .రాబోయే సంవత్సరం నాటికి గ్రామాన్ని మొదటి స్థానంలో నిలపడానికి ఇంకా కృషి చేస్తామని,ప్రజలకు మరింత విస్తృత అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మా ప్రతినిధికి చరవాణి ద్వారా తెలిపారు.

# పంచాయతీలపై నిర్లక్ష్యం

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించి గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ పనులు పర్యవేక్షించాలని ప్రభుత్వము ఆదేశించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని పంచాయతీల్లో నిధులు, కార్మికులు లేకపోవడంతో పారిశుద్ధం అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో పంచాయతీలోని కాలనీలు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకటిమయంగా తయారయ్యాయి. నిధుల లేమితో చెత్త బండ్లు, ట్రాక్టర్లు మూలాన పడ్డాయి. పంచాయతీల్లో ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో 2024 ఫిబ్రవరి 2 నుంచి జిల్లాలోని 335 పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కానీ ప్రత్యేకాధికారుల పనితీరుపై పర్యవేక్షణ లోపించడంతో వారు పంచాయతీలకు విధిగా హాజరుకావడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పారిశుద్ధ పనులు సరిగా చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**కనిపించని ప్రత్యేకాధికారులు...**

పంచాయతీలకు కేటాయించబడిన ప్రత్యేకాధికారులు మండల స్థాయి అధికారులు కావడంతో వారు తమ సొంత విభాగంతో పాటూ, పంచాయతీ శాఖ విధులకు



హాజరుకావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు పనిచేస్తున్న మండలం నుంచి ఇతర మండలానికి ప్రత్యేకాధికారిగా నియమించడంతో వారిపై అదనపు పనిభారం పడింది. కొందరు అధికారులు పని ఒత్తిడితో పంచాయతీలలకు వెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో గ్రామాల్లో పారి శుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మురుగు కాలువలు నిండడంతో దోమలు వ్యాపించి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు.

**రాజంపేట్ పంచాయతీ పై నిర్లక్ష్యం...**

గతంలో రాజంపేట ఆసిఫాబాద్ లో కలిసి ఉండేది. కానీ గత ఏడాది ఆసిఫాబాద్ ను జనకాపూర్ గొడవెల్లి తోపాటు మరిన్ని గ్రామాలను కలుపుతూ ఆసిఫాబాద్ ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. రాజంపేటను మాత్రం ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాజంపేట్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఆనుకొని ఉంటుంది. ఆసిఫాబాద్ పట్టణంను మున్సిపాలిటీ చేయడంతో అప్పటి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరూ మున్సిపాలిటీకి వెళ్లారు. నిధులను సైతం మున్సిపాలిటీకి మళ్ళించారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రాజంపేట్ గ్రామపంచాయతీలో నిధులు, కార్మికులు లేకపోవడంతో పారిశుద్ధం అస్తవ్యస్తంగా తయారైంది. కాలనీల్లో గత నాలుగు నెలల నుంచి చెత్త బండి రాకపోవడంతో కాలనీలు డంపింగ్ యార్డ్ను తలపిస్తున్నాయి. మురుగు కాలువలు నిండిపోతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగిపోతున్నాయని, కాలనీలో వీధి దీపాల ఏర్పాటు లేకపోవడంతో రాత్రి పూట ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై రాజంపేట్ పంచాయతీ కార్యదర్శి కిరణ్ ని సంప్రదించగా గతంలో పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపాలిటీకి తరలించారు. ప్రస్తుతం పంచాయతీకి కార్మికులను, నిధులను కేటాయించకపోవడంతోనే పారిశుద్య పనులు చేపట్టడం లేదని తెలిపారు. డిపిఓ బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ భుజంగా రావు ను చరవాణిలో సంప్రదించగా స్పందించలేదు.

# కొండగట్టు... సింధూరమయం

**ప్రజాపక్షం/మల్యాల:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న సన్నిధిలో 3 రోజుల పాటు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామి వారి జన్మ దినోత్సవం సందర్భంగా స్వామి వారిని పంచ, ఫలామృతాభిషేకం, చందన అలంకరణ పట్టువస్త్రాలంకరణ స్వామి వారికి ఇష్టమైన అరటి పండ్లతో అలంకరించి భక్తులకు, దీక్షపరుల కు దర్శనం ఇచ్చారు. కొండగట్టులో జరిగే జయంతి ఉత్సవాలకు సూదూర ప్రాంతాల నుండి భక్తులు, అంజన్న దీక్ష పరులు వాహనాలు, కాలినడకన ఆలయానికి చేరుకొని మాల విరమణ చేసి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. భక్తులు అంజన్నని కీర్తిస్తు , భజనలు చేస్తు ఆలయా పరిసరాలు ప్రతి ధ్వనించాయి. శుక్రవారం సాయంత్రం నుండే భక్తుల రద్ది పెరిగింది. దీనితో కొండంత సింధూరమయం అయ్యింది. కోనేరులో నీరు మురికిగా మారడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనేరును ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని భక్తులు కోరుతున్నారు. కాగా భక్తుల సౌకర్యార్థం దిగువ కొండగట్టు నుండి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండపై వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను సౌకర్యాలను పరిశీలిస్తున్నారు. అసలు కంటే కొసరే ఎక్కువగా అన్నట్లు భక్తుల కంటే , పోటి పడి వివిధ శాఖల సిబ్బంది అంజన్నను దర్శించుకోవడానికి ఉత్సాహం చూపారు. ఆలయంలో వారి సంఖ్యే ఎక్కువగా కనిపించింది. జయంతి ఉత్సవాల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘు చందర్, సీఐ నీలం రవి, తదితరులు కొండపైన పర్యవేక్షిస్తున్నారు. 27వ గిరి ప్రదక్షిణః జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో చైత్ర పౌర్ణమి సందర్భంగా శనివారం 27 గిరి ప్రదక్షిణ చేసినట్లు చిలుకూరు శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారం తెలిపారు. హనుమాన్ జయంతి రోజున కొన్ని వేలమంది గిరి ప్రదక్షిణలో చిన్నారులు, పెద్దలు పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. అలాగే ఆంజనేయ భక్త బృందం ఆధ్వర్యంలో 27వ గిరి ప్రదక్షిణ శిలా పలకాన్ని కొండగట్టు దిగువన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద అర్చకులు సురేష్ ఆత్మారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, తాజా మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, ప్రహ సిద్దు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే రథోత్సవాలు, నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల పదోతరగతి 1983 84 బ్యాచ్ ఆద్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జడ్పి మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలె రామరావు ప్రారంభించారు. జడ్పి మాజీ చైర్మన్ విజయ మాట్లాడుతూ బాల్య మిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొంటున్నారని, గత ఐదేళ్లుగా బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవస్థాన ఈవో సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్యమిత్రుల సేవాసమితి అధ్యక్షుడు మొకిరాల సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంకట్ రెడ్డి, కోశాధికారి డి.సంపత్, ఎదులాపురం నరేందర్, ఆర్.సంపత్ కుమార్, గుండా సురేందర్, మట్ట వాసుదేవరెడ్డి, వట్టెపల్లి ప్రకాష్, బత్తిని సాంబయ్య తదితరులున్నారు.

## రామగుండంలో హనుమన్ జయంతి

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో హనుమన్ జయంతి ఉత్సవాన్ని శనివారం ఘనంగా చేపట్టారు. స్వామివారికి వడమాల అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, హనుమన్ దీక్షాపరులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. పట్టణంలో హనుమన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా ఆబాది రామగుండం, రాయదండి, లింగాపూర్, రైల్వేస్టేషన్ ఏరియా, విద్యుత్తునగర్, కుందనపల్లి, గోలివాడ, అంతర్గాం దేవాలయాల్లో హనుమన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేవాలయాల అవరణల్లో భక్తులకు, హనుమన్ దీక్షాపరులకు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## జమ్మికుంటలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**ప్రజాపక్షం/జమ్మికుంట:**ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్‌బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆద్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 9,10,1,12,24 వార్డులలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. అహింసా మార్గంలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపజేసిన మహాత్మాగాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగ రచించిన అంబేద్కర్‌ను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తూ ఉన్నాయని మండిపడ్డారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టిపిసిసి మెంబర్ సాయిని రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటీ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, మానుపాటి సూర్య, పొనగంటి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి లోన్లు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామ మహిళా సంఘాలకు శ్రీనిధి లోన్లు మంజూరు కావడం లేదని గ్రామ యువకులు ఎంపిఎం దేవరాజుకు వినతి పత్రం అందించారు. వేణు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సమగ్ర అభివృద్ధి అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుంది. అందులో భాగంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సాధికారత లక్ష్యంగా శ్రీనిధి పని చేస్తుందని, ప్రభుత్వం తెలిపిన మా గ్రామానికి సంవత్సరాలు గడుస్తున్న శ్రీనిధి లోన్లు మాత్రం రావడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీనిధి లోన్లు మంజూరు చేయాలని కోరారు.అజయ్, వేణు, వికాస్ ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీని పొడిగించాలి

## ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్



**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాజీవ్ యువ వికాస్ తేదీని మరో 10 రోజులపాటు పెంచాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కింద రుణాలు మంజూరు చేయడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గత రెండు రోజులుగా సర్వర్ డౌన్ వల్ల పనిచేయకపోవడం మూలంగా అనేక మంది ఆశావాహులు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు కావున మరో 10 రోజులు దరఖాస్తు తేదీని పొడిగించడంతోపాటు తహసిల్దార్ కార్యాలయాల్లో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెనువెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆ దేశాలు జారీ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ చివరి తేదీ ప్రకటించినప్పటికీ చివరి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు కావడం పదవ తారీకు నుండి సర్వర్ బిజీ వల్ల అప్లికేషన్ తీసుకోకపోవడంలాంటి అనేక ఇబ్బందులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారనివారన్నారు స్వరాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని భావించినప్పటికీ నిరుద్యోగ శాతం పెరిగిందే తప్ప తగ్గలేదని ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయినప్పటికీ స్వయం ఉపాధి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని కానీ నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం మంజూరు అయినప్పుడే ఈ పథకం యొక్క ఫలితం కనిపిస్తుందని అన్నారు. అలాగే గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక కుటుంబాలు వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు అయి ఎవరి కుటుంబం వారుగా జీవిస్తున్నప్పటికీ రేషన్ కార్డులు లేక ఒక రేషన్ కార్డుకు ఒకరే దరఖాస్తు చేసుకోవాలని నిబంధనతో మిగతా కుటుంబ సభ్యులు అనర్హులుగా మారుతున్నారని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా వాదం తో ఆలోచించి రేషన్ కార్డుకు ఒక్కరు అనే నిబంధనను సడలించి పెళ్లిళ్లు చేసుకొని వేరే కుటుంబముగా జీవిస్తున్నటువంటి ఆ కుటుంబ పెద్దను రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హుడిగా చూస్తే అనేక కుటుంబాలు లాభపడే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని శ్రీరామ హస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. శ్రీరామ హస్పిటల్ హుజురాబాద్, ఆర్మే హాస్పిటల్ కరీంనగర్, శరత్ మాక్స్ విజన్( హనుమకొండ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలకు వివిధ రకాల టెస్టులు నిర్వహించారు. అందులో భాగంగా 58 రకాల, ఐదువేల విలువ గల టెస్టులను కేవలం రూ.లు 999 కి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ ఆసుపత్రి డాక్టర్ శ్రీకర్, ఆర్మే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు రోగాల పట్ల చాలా జాగ్రత్త వహించాలని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే వివిధ రకాల టెస్టులను కేవలం రూ.లు 999కే అతి తక్కువ ఖర్చుతో నిర్వహించడం జరిగిందన్నారు. మానవ శరీరంలోని ప్రతి అవయవం ముఖ్యమేనని సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ స్వామి రావు, డాక్టర్ రాజేష్, శ్రీరామ హస్పిటల్ నిర్వాహకులు నంబి భరణి కుమార్, ముస్కే శ్రీనివాస్, శరత్ మాక్స్ విజన్ కో ఆర్డినేటర్ సతీష్, కౌన్సిలర్ అస్తమాలజిస్ట్ నవీన్, ఆసుపత్రి సిబ్బంది పూరి, తిరుపతి, దీపిక, సునీత, సతీష్, నిఖిల్, సంధ్య, సాయికృష్ణతో పాటు ప్రజలుపాల్గొన్నారు.

## వైభవంగా వీరాంజనేయ విగ్రహ ప్రతిష్ట

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ ఆలయంలో శ్రీ రామ జై హనుమాన్ నామస్మరణతో కొండాపూర్ మారుమోగింది. మూడు రోజులుగా శ్రీ వీరాంజనేయ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణలతో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు జరుగుతున్నాయి. శనివారం చివరి రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండువగా వీరాంజనేయ స్వామి విగ్రహ పునరప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాత వ్యాపారవేత్త అయినటువంటి బొత్త రవి బాబాయి వారి సొంత ఖర్చులతో ఆలయం పునర నిర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చారి, మంద బాల్ రెడ్డి, బొత్త నారాయణ, బొందుగుల దేవి రెడ్డి, చిగురు వెంకన్న, మాజీ ఎంపిటిసి రాజు, కలికోట రాజు, వంశీకృష్ణ, పబ్బా వేణు ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాల్వశ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జయంతుత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిల్లలకు రూ.3 వేల విలువైన రాత (నోట్ బుక్స్) పుస్తకాలను అందజేశారు. వచ్చే వేసవి సెలవుల్లో హోం వర్క్ చేయడానికి వాటిని పిల్లలకు అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ఆయన సమానత్వం కోసం పోరాడిన మహనీయుడని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఊషన్నపల్లి పాఠశాలలో ప్రీప్రైమరీ (నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) తరగతులను నిర్వహిస్తామని, రెండు గంటలు అదనంగా పని చేస్తూ ప్రాథమిక స్థాయి నుంచి ఐఏఎస్(కలెక్టర్) ఫౌండేషన్ కోర్సుతో పాటు నవోదయ కోసం ఉచితంగా ప్రత్యేక శిక్షణనిస్తామన్నారు. తల్లి దండ్రుల కోరిక మేరకు ప్రీప్రైమరీ (నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) తరగతుల పిల్లలకు హిందీ భాషను నేర్పిస్తామన్నారు. సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు డిమాండ్ చేసింది. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మరియు ఇతర ప్రాంతాల: నుండి వచ్చిన ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు, సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిందని, దీనివల్ల సమాజంలో ముస్లిం ఆస్తులపై ముస్లింలు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చిందని, దీనివల్ల దేశంలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని అన్నారు. ఈ బిల్లును పార్లమెంట్లో, రాజ్యసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం తెలపడంలో కనీసం ముస్లిం మత పెద్దల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముస్లిం సమాజం మేలుకొని ఈ బిల్లుని రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే ఈ బిల్లు రద్దు కోసం న్యాయ పోరాటం కూడా చేస్తామని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ముఫ్తీ సా దిక్ మొహియుద్దిన్ ఫహీమీ,మౌలానా ఫయాజ్ అహ్మద్ రషాది, షేక్ రుక్నుద్దీన్ ,ముఫ్తీ మజహర్ ఖాస్మీ,ఉస్మాన్, ఫక్రుద్దీన్, ముఫ్తీ సయ్యద్ నవీద్ సైఫ్ హస్సామీ,అతీక ర్ రెహమాన్, తాండ్ర సదానందం పెద్ద పెల్లి పట్టణానికి చెందిన ముస్లిం పతపెద్దలు, రాజకీయ విశ్లేషకులు, ము స్లిం సోదరులు, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపల్లిలోఎడ్లబండ్ల పోటీలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి పురస్కరించుకుని హనుమాన్ ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా ఉదయం నుండి హనుమాన్ ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు అభిషేకాలు చేశారు . ఆలయం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. హనుమాన్ దీక్షాపరులు రామనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్ర మం నిర్వహించారు.గోవిందుపల్లె గ్రామంలో జయంతి సందర్భంగా ఆలయం కమిటీ నిర్వహించిన్న ఎడ్ల బండ్ల పోటీలను జెండా ఊపి ప్రారంభించగా పోటీలు హోరాహోరీగా సాగాయి. నిర్ణయించిన దూరాన్ని తక్కువ సమయంలో చేరుకున్న ఎడ్ల బండ్లను విజేతగా ప్రకటించారు . ఈ క్రమంలో వెనుగుమట్ల కు ,చెందిన నేరెళ్ల నరేష్ గౌడ్ ఎడ్ల బండి మొదటి స్థానం విజేతగా నిలువగా వారికి దాతలు కేతిరెడ్డి భూమారెడ్డి, ముస్కు రాంరెడ్డి ,2.5 గ్రాముల బంగారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షపరులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** పవిత్ర పుణ్యక్షేత్రమైన వాల్గొండ లోని శ్రీ రామలింగేశ్వర ఆలయం మల్లాపూర్‌లోని హనుమాన్ ఆలయాలతో పాటు అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఉదయం నుండి భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించారు. జయంతిని పురస్కరించుకుని లోక కళ్యాణార్థం చేపట్టిన హనుమాన్ చాలీసా పారాయణంలో హనుమాన్ దీక్ష పరులతో కలిసి శ్రీ సరస్వతి విద్యాలయ విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్త హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వాల్గొండ రామలింగేశ్వర ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిపోయింది. సాయంత్రం వేళ జయంతిని పురస్కరించుకుని చేపట్టిన రథోత్సవంలో వేలాదిగా భక్తులు, దీక్ష స్వాములు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు. అదే విధంగా రాఘవపేట గ్రామంలో చేపట్టిన జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వాల్గొండలో రథోత్సవ అనంతరం దీక్షాపరులు హనుమాన్ దీక్ష పీఠంలో గురుస్వామి ఆధ్వర్యంలో మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/సారంగపూర్ :** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పెంబట్ల కోనాపూర్ గ్రామంలో చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధం భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మూల విరాట్టుకు సింధూరం లేపనం, జిల్లేడు పూల దండలు, తమలపాకు, వడ దండలతో చూడముచ్చటగా అలంకరించారు. ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకం , సామూహిక చాలీసా , దండకం పారాయణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అంజన్నను దర్శించుకొన్నారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదానం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారిని సాగానంపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో వద్దూరి అనూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, మాజీ ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్, మాజీ జడ్పీటిసి మనోహర్‌రెడ్డి, సరళ, మాజీ వైస్ ఎంపీపీలు కొండ్ర రామచంద్రారెడ్డి, సురేందర్, మాజీసర్పంచ్‌లు బొడ్డుపెల్లి రాజన్న, ఆకుల జమునరాజిరెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌర్ణమి రోజున ఘనంగా గిరి ప్రదక్షిణ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలంలోని అంబరిపేట గ్రామంలోని (స్వయంభు) శ్రీవేంకటేశ్వర స్వామివారి కొండ చుట్టూ ప్రతి పౌర్ణమి రోజున ఉదయం గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగుతుంది. ఈ గిరి ప్రదక్షిణకు అంబారీపేట గ్రామ ప్రజలు, జగిత్యాల పరిసర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా అధికసంఖ్యలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జగిత్యాల పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబారీ పేట గ్రామ ప్రజలు, జగిత్యాల పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాముని గుండాలు.. మరో కొండగట్టు..!

## దేశంలోనే అతిపెద్ద అంజన్న విగ్రహం ఏర్పాటు



**ప్రజాపక్షం/రామగుండం :** శ్రీరామపాద క్షేత్రమైన రామునిగుండాల కొండపై దేశంలోనే అతిపెద్ద 108 అడుగుల హనుమంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. శనివారం రాత్రి కుటుంబసభ్యులతో కలిసి కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీధనుర్బాణ అంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. హనుమన్ విగ్రహం నిర్మాణ పనులను పరిశీలించారు. హనుమన్ విగ్రహం ఏర్పాటుతో రామునిగుండాల కొండ మరో కొండగట్టు క్షేత్రంగా విలసిల్లనున్నదని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలోనే మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఇక నుంచి అధ్యాత్మిక, పర్యాటకరంగంగా అభివృద్ధి చెందనున్నదన్నారు. హనుమన్ విగ్రహం ఏర్పాటు పనులను త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు.

## అంతర్గాంలో బిజెపి గావ్ చలో!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ, ఇస్సంపేట గ్రామాల్లో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గావ్ ఛలో కార్యక్రమాన్ని శనివారం నాయకులు నిర్వహించారు. గోలివాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇస్సంపేటలో శ్రీదాసాంజనేయస్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు కోసం చేపడ్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బిజెపి మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, నాయకులు బాలసాని సత్యంగౌడ్, మాడ అనిల్‌రెడ్డి, పసుల రాజశేఖర్, మట్ట విష్ణురెడ్డి, కాంపెల్లి లింగయ్యలు పాల్గొన్నారు.

## పొట్యాలలో హనుమన్ జయంతి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల గ్రామంలోని శ్రీఅంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమన్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా చేపట్టారు. భక్తులు అంజన్నను దర్శించుకొని పూజలు చేశారు. తాజా మాజీ సర్పంచి ఎదులాపురం నీరజ వెంకటేష్, పల్లెర్ల చంద్రమౌళి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ అయోధ్యసింగ్, నాయకులు కొత్తపల్లి రాజు, శ్రీహరి, సతీష్, నవీన్, నరేష్, భాస్కర్, కిరణ్, హనుమన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ప్రభుత్వ సంస్థల అప్పగింతను అడ్డుకుందాం




**ప్రజాపక్షం/అంతర్గాం :** మోడీ మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడటంతోపాటు కార్పొరేటర్ రంగానికి ప్రభుత్వ సంస్థల అప్పగింతను అడ్డుకుందామని సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెజి.రామచందర్, కె. రమ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశభక్తి, మతం, కులం పేరుతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నదని, ఈ విధానం దేశ అభివృద్ధికి తీవ్ర ప్రమాదమన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రవేశపెడ్తూ దేశ ఆర్థిక పరిస్థితులను దిగజార్చేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రగతి శక్తులు ఐక్యతతో మతతత్వ రాజకీయాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, ఆడెపు శంకర్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రన్న, మార్త రామన్న, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కుమార్, నాయకులు తీగుట్ల రాములు, మార్త రాధ, కొట్టే స్వరూప, తిరుపతి, పెండ్యాల ఓదేలు, బొడ్డుపల్లి రామస్వామి, రాయమల్లు, శ్రీను పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చాంద్ పాషా కూతురు సహిదా వివాహం ఈనెల 14వ తారీఖున జరగనుండగా సహిదా బంధువులు స్థానిక నాయకులకు తెలియచేయగా నాయకులు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గారి కి ఫోన్ చేసి విషయం తెలియచేయగా వెంటనే స్పందించి ఆ యువతీ వివాహానికి వెంటనే 5000 రూపాయాలు ఫోన్ పే ద్వారా పంపివ్వాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహిదా అనే యువతికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బుగ్గారం మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, జంగా శ్రీనివాస్, నగునూరి రామగౌడ్,అహ్మద్ షరీఫ్, పరుమల సత్తన్న, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతల్లోనూ

# ముందుండడం అభినందనీయం



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** చలివేంద్రం ద్వారా సమాజానికి త్రాగునీటి సౌకర్యం కల్పించడం చాలా మంది ఆలోచన అని ఉపాధ్యాయులు తమ వృత్తి కర్తవ్యంలో మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతల్లోనూ ముందుండడం అభినందనీయమని ఎల్లారెడ్డిపేట ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ అన్నారు. శనివారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) గంభీరావుపేట యూనిట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరింత మందిలో సామాజిక చైతన్యాన్ని పెంచుతాయని అన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, మండల విద్యాధికారి గంగారాం, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్యలు మాట్లాడుతూ గంభీరావుపేట మండల యూనిట్ తీసుకున్న ఈ చలివేంద్రం కార్యక్రమం అన్ని మండలాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఉపాధ్యాయులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పాత్ర కేవలం విద్యాపరంగా మాత్రమే కాదు, సమాజ పరంగా కూడా ముందుండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ గౌడ్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు షీలా కుమార్, ప్రధాన కార్యదర్శి దోసల మధు, ఎం.విష్ణు ప్రసాద్, దైత్య శ్రీనివాస్, శనిగరం ఆనందం, దోసెల శ్రీనివాస్, సంపత్ కుమార్, కుమ్మరవేణి శ్రీనివాస్, పాశం తిరుపతి రెడ్డి, మిట్టపల్లి దేవేంద్రం, ఎండి. బద్రుద్దీన్ ఖాన్, ఎం. రాజు, భరత్ రెడ్డి, చింతల రాజు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## భాస్కర్‌ను సన్మానించిన కళాశ్రీ రాజు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సామాజిక ఉద్యమ నేత ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్‌ను ప్రముఖ కళ సేవకులు కళాశ్రీ రాజు గుండెటి ఘనంగా సన్మానించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మిత్రులు పేట భాస్కర్‌కు ఈమధ్యనే డాక్టరేట్, జాతీయ సేవ రత్న అవార్డులతో పాటు ప్రస్తుతం మహనీయులు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ గా వ్యవరించడం సంతోషకరమని భవిష్యత్తులో మరింత ఎదగలని కోరుతూ సన్మానించినట్లు కళాశ్రీ రాజు గుండెటి తెలిపారు. పేట భాస్కర్ మాట్లాడుతూ తనను ఎప్పుడు ప్రోత్సాహించే పెద్దలు కళాశ్రీ రాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంతోత్సవాల కమిటీ సలహాదారులు, మాజీ కౌన్సులర్ బాలే శంకర్,దుమల రాజ్ కుమార్, గజ్జెల రాజు, నాయకులు దుమాల గంగారాం, బిరుదులగంగారాం పాల్గొన్నారు.

## రక్తదాత ప్రాణదాత..

### రక్తదానంలో ఆఫ్‌సెంచరీ



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రానికి చెందిన సహాయస్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రక్తదాత వంగగిరిధర్‌రెడ్డి యాభై సార్లు రక్తాన్ని ఇచ్చి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు,రాజన్నసిరిసిల్లా జిల్లాలోని సిరిహాస్పిటల్ లో లక్ష్మి నారయణ అనే పేషంట్‌కు అత్యవసర స మయంలో ఓ పాసిటివ్ రక్తం అవసరం ఉండగా వెంటనే రాజన్నసిరిసిల్లాకు చేరుకుని బ్లడ్‌డోనెట్ చేశారు. గతంలో మెగాస్టార్ చిరంజీవి. అల్లు అరవింద్, పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంశా ప త్రాన్ని అందుకున్నారు. బ్లడ్‌బ్యాంక్ ద్వార ర క్తా న్ని ఇచ్చి రక్తదానం చేసి ప్రాణాల్ని నిలబెడుతున్నా డు. ఇప్పటి వరకు 50సార్లు ఇచ్చానని పేర్కొన్నా డు. తలసేమియా చారిటబుల్ ట్రస్టు సొసైటి, వై ధ్యులు రాజన్నజిల్లా తరపున అభినందించి అ త్యుత్తమ సర్టిఫైడ్ ఇచ్చారు.ఆయన మిత్రులు,సహచర బృందం గిరిధర్‌రెడ్డినిఅభినందలతో ముంచెత్తారు.

## శ్రీలలితాంబిక శక్తిపీఠంలో వైభవంగా దివ్య పుష్పయాగం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** పౌర్ణమిని పురష్కరించుకొని రాయికల్‌లోని శ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రీరామకృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీలలితాంబికకు దివ్య పుష్పయాగాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వేలాది సువాసనగల రంగురంగుల పుష్పాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శ్రీమహాలక్ష్మి గణపతి, గాయత్రీ అమ్మవారికి, శివలింగంకు, పంచముఖ ఆంజనేయ స్వామికి, దక్షిణామూర్తి, దత్తాత్రేయస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్పయాగంలో భాగంగా శ్రీ లలితాంబికాదేవికి వివిధ రకాల పుష్పాలతో కన్నుల పండువగా పుష్ప యాగం నిర్వహించారు. పుష్ప యజ్ఞం అనేది శ్రీ లలితాంబికా దేవికి అంకితం చేయబడిన ఒక గొప్ప పుష్ప సమర్పణ కార్యక్రమమని శ్రీరామకృష్ణ గురూజీ ఉద్భోదించారు. ఈ పవిత్ర ఆచారం దైవతల్లికి పూర్తిగా లొంగిపోవడాన్ని సూచిస్తుందన్నారు. ప్రతి పువ్వు హృదయపూర్వక ప్రార్థన, ప్రగాఢ కృతజ్ఞతను సూచిస్తుందని తెలిపారు. లలితామ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. అనంతరం పుష్పయజ్ఞం కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

## కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన స్వాముల

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామస్తులైనటువంటి శ్రీఆంజనేయ ధ్వరించిన పద ముగ్గురు స్వాములు మల్లన్న పేట శ్రీమల్లికార్జున స్వామి టెంపుల్ నుండి కొండగట్టు పాదయాత్రకి బయలుదేరిన స్వాములకు సూదుల రాఘవరెడ్డి జ్యోతి మంచినీరు పండ్లు పలాలు వితరణ చేశారు.ఇట్టి పాదయాత్ర కార్యక్రమంలో వెంకటేష్ ,లక్కకుల రవి, మహేష్ రెడ్డి,మామిడిపల్లి శేఖర్ ,నస్పూర్ చంద్రయ్య, దాసరి మల్లయ్య ,ముత్యాల రాజిరెడ్డి ,పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట మండలానికి చెందిన రోడ్డ దినేష్‌కు ఎంబిబిఎస్ డిగ్రీ

గ్రామానికి చెందిన తొలి డాక్టర్‌గా గుర్తింపు

**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ఏజెన్సీ గ్రామమైన నాయకపుగూడకు చెందిన రోడ్డ దినేష్ ఉస్మానియా మెడికల్ కాలేజ్, హైదరాబాద్ నుండి ఎంబిబిఎస్ (బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) పూర్తిచేసి డాక్టర్‌గా గుర్తింపు పొందారు. మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, ఇంటర్ మెడిక్స్ టోర్నమెంట్లలో విజయం సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజ్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. మండలంలోని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన తొలి డాక్టర్‌గా గుర్తింపు పొందిన దినేష్, ఇప్పుడు పిజి వైద్య విద్య కోసం కోచింగ్‌ను ప్రారంభించారు. తన సామాజిక నేపథ్యాన్ని మరువకుండా, ఆదివాసీ సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. దినేష్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కాసిపేట మండల ప్రజలు అభినందనలు తెలిపారు. వారి భవిష్యత్తు శుభమయం కావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రాలుగా అంగన్వాడి కేంద్రాలు

**ప్రజాపక్షం/ జైపూర్ :** అంగన్వాడి కేంద్రాలు నేడు ఆరోగ్య కేంద్రాలుగా మారుతున్నాయని, బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలు, కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం అందిస్తూ రక్తహీనత నివారణకు దోహదపడుతున్నాయని టీచర్ శ్యామల పేర్కొన్నారు. శనివారం జైపూర్ మండలంలోని దుబ్బపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం ఉత్సవాల్లో ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించామని, సీజనల్ ఆకుకూరలు, పండ్లు, కూరగాయల వినియోగం వల్ల ఆరోగ్యానికి వచ్చే లాభాలను తెలియజేశామని తెలిపారు. చిరుధాన్యాల వంటకాల కలిలే లాభాలను మహిళలకు అవగాహన కల్పించామని చెప్పారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, ప్రతి కుటుంబం శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయురాలు శ్యామల, ఎఎన్ఎం శ్రీలత, ఆశ కార్యకర్త లక్ష్మి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# చరిత్ర తెలుసుకోకపోతే, చరిత్ర సృష్టించలేం

బిఆర్ఎస్ నాయకుల జాన్సన్ నాయక్



**ప్రజాపక్షం/జన్నారం:** ఃబహుజన మహనీయుల త్యాగాలు గుర్తించి, వా రి మార్గదర్శనంతో సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూ క్యా జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జన్నారం మండల కేంద్రంలోని పైడిపల్లి గార్డెన్ లో మహనీయుల జయంతి ఉత్సవాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు నిర్వహించగా బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఎ దుర్గం చిన్నయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలను విజ్ఞానమాసంగా గుర్తించడం శుభ పరిణామమని, ఈ నెలలో పుట్టిన మూగ్గురు మహనీయులు సమాజంలో మూఢనమ్మకాలు, అజ్ఞానం, తేడాలను తొలగించేందుకు చేసిన కృషి అపారమైనదని అన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయిని ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడం ద్వారా మహిళా విద్యకు మార్గం చూపారని, అంబేద్కర్ విద్యా శక్తిని ఆయుధంగా ఎంచుకుని దేశ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని, బాబు జగ్జీవన్ రామ్ దళిత సమాజ అభ్యున్నతికి ఆజీవనంగా పోరాడారని తెలిపారు. వారి త్యాగాలను మనం స్మరించుకుని, చరిత్రను తెలుసుకొని, చరిత్రను సృష్టించే బాధ్యత మనపై ఉందని వివరించారు. జయంతి సందర్భంగా మహనీయుల విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిని ప్రసాద్, నేత రాజారాం రెడ్డి, భారత్, మూణ్వార్, ఫజల్, జనార్దన్, గంగాధర్ తదితర మండల బహుజన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పక్షులకు జీవనాధారంగా మారిన చప్పిడి ప్రకాశ్ సేవా సంకల్పం



**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** ఎండల వేడి పెరిగితే దాహమే కాదు, పక్షుల ప్రాణాలకూ ప్రమాదమే. అలాంటి దాహానికి, ఆకలికి ఏడేళ్లుగా అడ్డుగోడగా మారింది చప్పిడి ప్రకాశ్ సేవా సంకల్పం. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం బొంబాయిగూడ సమీపంలోని పెద్దవాగు ప్రవాహిక ప్రాంతంలో ప్రతి వేసవిలో ఆయన ఏర్పాటు చేసే మట్టి పాత్రల నీళ్లు, గింజలు అనేక పక్షులకు ప్రాణవాయువుగా మారుతున్నాయి. చెట్లు తగ్గిపోవడం, నీరు అందుబాటు లేకపోవడం వంటి మారుతున్న జీవవాతావరణ పరిస్థితుల్లో చిన్న జీవులు మృత్యువాత పడుతున్న వాస్తవాన్ని గుర్తించి ప్రకృతికి తనవంతు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రకాశ్ ఈ ప్రయత్నాన్ని ప్రారంభించారు. ఏడేళ్లుగా వేసవికాలం వచ్చిందంటే, ఆయన మొదట పక్షుల కోసమే తలపెట్టే పని నీటి పాత్రలు, గింజల ఏర్పాటు. ఇది కేవలం మానవత్వపు స్పందన కాదు సమాజానికి సున్నితంగా వినిపించే ప్రకృతి అర్ధనాదానికి ఇచ్చిన స్పందన. ‘‘ఒక నీటి పాత్ర, కొద్దిగా గింజలు పెట్టడం కష్టం కాదు కానీ ఆచరించడం బాధ్యత’’ అనే సందేశాన్ని ఆయన కార్యాచరణగా మలిచారు. ఈ ప్రయత్నం మరింత విస్తరించాలని, ప్రతి వీధిలో, ప్రతి ఇంటి ముందూ ఒక చిన్న నీటి పాత్ర ఉన్నా, పరిసరాల్లోని ఎన్నో పక్షుల జీవితం మారుతుంది. చప్పిడి ప్రకాశ్ పర్యావరణ ప్రేమికులకే కాదు, మనిషిగా మిగిలిపోవాలనుకునే ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/మందమర్రి :** అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఒటి జిఎం విజయ ప్రసాద్ అన్నారు. శనివారం 14న జరగనున్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకల ఏర్పాట్లపై సమావేశంలో చెప్పారు. సమావేశం మందమర్రి ఏరియాలో ఏర్పాటు చేయబడిందని, అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ గ్రీన్ పార్క్ వద్ద ప్రారంభించాలని, అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి లైసెన్స్ ఆఫీసర్ మైత్రేయ బందు, ఎస్‌టి లైసెన్స్ ఆఫీసర్ బాబు, డివైపిఎం ఎండి. ఆసిఫ్, ఆఫీస్ సూపరిండెంట్ రాయలింగు, సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి ఎస్టి ఉద్యోగస్తులు వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహంపై కాంగ్రెస్ కార్యకర్తలు.. ఎంఎల్ఎ సభలోనే దుశ్చర్య




**ప్రజాపక్షం/చెన్నూరు :** ఒకవైపు రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతుండగా, మరోవైపు చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం మండల కేం ద్రంలో జరిగిన దుశ్చర్య దళిత సంఘాల్లో తీవ్ర ఆవేదనను కలిగిస్తోంది. నాలుగు రోజుల క్రితం ఎంఎల్ఎ ఆధ్వర్యం లో నిర్వహించిన సభలో కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహంపై నిలబడి ఎంఎల్ఎ ప్రసంగాన్ని విన డం ప్రస్తుతం పెద్ద దుమారానికి దారి తీసింది. ఆ దృశ్యాల ను కలిగిన ఫోటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచుకోబడుతుండటంతో స్థానికంగా తీవ్ర వి మర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై పాదం పెట్టడం కేవలం అవమానం కాదు, దళితుల ఆత్మగౌరవంపై చేసిన దాడి,” అని స్థానిక దళిత సంఘాల ప్రతినిధులు మండిపడుతున్నారు. ఒక దళిత ఎంఎల్ఎ సమక్షంలోనే ఈ దుశ్చర్య జరగడం బాధాకరం అని, ఆయన స్పం దించకుండా చూస్తూ ఉండిపోవడమే కాదు, ఇప్పటికీ బా ధ్యత వహించకపోవడం మరింత దిగజారుడు ధోరణికి నిదర్శనం అని విమర్శలు వస్తున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాయి. కేవలం ఖండనలు చాలవు... బాధ్యులపై కేసు లు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే దళితులు మౌనంగా ఉండే పరిస్థితి లేదు అని హెచ్చరిస్తున్నారు.

# భక్తి ప్రపత్తులతో హనుమాన్ జయంతి

అన్నదానంలో పాల్గొన్న సిఐ, ఎస్ఐ



**ప్రజాపక్షం/ మందమర్రి :** మందమర్రి మార్కెట్ సెంటర్‌లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో చైత్రమాస పౌర్ణమి రోజున హనుమాన్ జయంతిని భక్తి ప్రపత్తులతో నిర్వహించామని ఆలయ పూజారి సోనాల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఐదు గంటలకు పంచామృతాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించామని, ఆ తరువాత దీక్షకులకు, భక్తులకు ప్రసాదం అందించామని వివరించారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక సిఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ పాల్గొని భక్తులకు సేవలు చేశారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** హనుమాన్ జయంతి శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించామని, భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకమని ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. శనివారం పెంచికలపేట్ మండలంలోని ఎలకపల్లి గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యువజన సంఘం సభ్యులు శ్రీను, మల్లేశ్, రాజు, గణేష్, సతీష్, రాము, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరం

సిర్పూర్ ఎస్ఐ కమలాకర్




**ప్రజాపక్షం/సిర్పూర్‌టి :** పేద ప్రజల దాహం తీర్చేందుకు వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక ఎస్ఐ కమలాకర్ అన్నారు. శనివారం సిర్పూర్‌టి మండలంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పి గ్యాస్) సామాజిక బాధ్యతగా ప్రజల, వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ కమలాకర్, హెచ్‌పి గ్యాస్ డీలర్ కుర్షీద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ సిబ్బంది, స్థానిక యువకులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ పట్టణంలో కాషాయమయం



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలో హనుమాన్ విజయ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. బాలభారతీ పాఠశాల వద్ద ఉన్న హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధులలో కొనసాగింది. కాషాయ జెండాలతో పట్టణం కాషాయ రంగులో మునిగిపోయింది. శోభాయాత్ర సందర్భంగా వివిధ వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో శీతలపానీయాలు, మజ్జిగ, వండ్లు, జ్యూస్, పండ్ల పంపిణీ నిర్వహించారు. రాజీవ్ చౌరస్తాలో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు డిఎస్‌పి రామానుజం పర్యవేక్షణలో కాగజ్ నగర్ టౌన్ సిఐ పల్నాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది సిఐలు, 15 మంది ఎస్ఐలు, 115 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముగిసిన అఖండ హరినామ సప్తహం

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని కోలు ర్ గ్రామ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అఖండ హరినామ సప్తహం,రామ కథ, గ్రంథరాజ్య జ్ఞానేశ్వరి పారాయణం,శనివారం ముగిశాయి.ఈ వేడుకలు వైభవోపేతంగా కొనసాగాయి.తెలంగాణ, మహారాష్ట్ర నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.ముగింపు కాల సుప్తహం, రోజున కైలాస్ మహారాజ్,భజన కీర్తన,సంకీర్తన,నిర్వహించారు.ఆలయ కమిటీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.12 సంవత్సరాలుగా సప్తహం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ,గ్రామ కమిటి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొదాడే నాగేష్,శ్రీనివాస్ రెడ్డి,జ్ఞానేశ్వర్, బలోడ్ బాలాజీ,కొండేవాడ్ విట్టల్,బాయ్యాడ్ రాజు,ధర్మేందర్,సాయినాథ్,గ్రామా,ఆలయ,అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో హనుమాన్ జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల కేంద్రంతో పాటు గడ్ చందా రాజుర మన్మధ్ ఏడ్ దూర్ పోట్ పెల్లి బి పుష్పూర్ ధర్మోర పంచగుడి కాండ్లి గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు కాండ్లి గ్రామంలోని గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళహారతులతో పాల్గొని హనుమాన్ మందిరంలో మహిళలు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉచిత వేసవి శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి రమాదేవి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లా క్రీడా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారి రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిబిరాల నిర్వహణ కొరకు ఆసక్తి గల పిడి, పిఇటి, క్రీడాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8.30 గంల వరకు సాయంత్రం 5 గంటల నుండి 6 గంల వరకు శిక్షణ అందించవలసి ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలోని 14 సంల బాల బాలికలకు మాత్రమే శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షకులకు క్రీడా ప్రాధికార సంస్థ నుండి పారితోషికం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల పిడి, పిఇటిలు, క్రీడాకారులు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంల లోగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, క్రీడా ప్రావీణ్య ధృవపత్రాల నకల ప్రతులు జతపరిచి దరఖాస్తు చేయాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ లక్ష్యం

### డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** ప్రజాస్వామ్య ర క్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యమని డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నా రు.సారంగాపూర్ మండల జామ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.రాజ్యాంగ పీఠికతో గ్రామంలో ప్రదర్శన చేపట్టారు.రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించారు.మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య,కొర్వ నరేష్,లక్కడి శంకర్ రెడ్డి,దశరథ్ రాజేశ్వర్,సక్కెల్లి సురేందర్,ముక్త్యార్ ,షఫీ,ముత్యం రెడ్డి,సత్యపాల్ రెడ్డి,పోతారెడ్డి,పోతారెడ్డి,గాజుల రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# మాజీ కమిషనర్‌ను పరామర్శించిన జిల్లా నేతలు...



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఉద్యానవన శాఖ రాష్ట్ర మాజీ కమిషనర్ లోక వెంకట్రాంరెడ్డిని శనివారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు జిల్లాకు చెందిన పలువురు నేతలు పరామర్శించారు.వెంకట్రాం రెడ్డి గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా,ఇటీవలే వై ద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు.ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను జిల్లా నాయకులు పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.పదవి విరమణ చేసిన తర్వాత కూడా ఇప్పటికీ రైతులకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తూ అవసరమైన సూచనలు సలహాలు అందజేయడం గొప్ప విషయం అన్నారు.త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని రైతులకు తన సేవలను కొనసాగించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.కాగా పరామర్శించిన వారిలో ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి,సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మల్లన్న కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో శనివారం మల్లన్న కళ్యాణ మహోత్సవం కుర్మే సంఘం ఆధ్వర్యంలో ముందుగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొని ఆలయం లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ను స్వాగతించి,శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆలయానికి రహదారి కోసం సి.సి రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తానన్నారు.ఆలయ భూముల రక్షణకు కంచె ఏర్పాటు కోసం 10లక్షల రూపాయల నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,బైంసా మండల మాజీ జడ్పీటీసీ పండిత్ రావ్ పటేల్,లోకేశ్వరం బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న,రాజుర ఎంపీటీసీ నరసవ్వ పోతన్న,దాసరి ప్రవీణ్,వృథ్వీ నారాయణ లింగన్న,రాజారాం శంకర్ గౌడ్ సంఘ సభ్యులు,నాయకులు తదితరులు ఉన్నారు.

## పుష్పూర్ గ్రామంలో ఎల్లమ్మ నాటక ప్రదర్శన..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పుష్పూర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఐదు రోజులపాటు ఎల్లమ్మ నాటక ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నరసయ్య,నాయకులు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా ఎల్లమ్మ నాటక ప్రదర్శన హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించడం జరిగిందని ఎల్లమ్మ నాటిక ప్రదర్శన పూర్తి కావడంతో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల కమిటీ ధన్యవాదాలు



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులు కోసం డబ్బులు మంజూరు చేసి నందుకు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసారు. శనివారం బైంసా లో వారు మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో 440 డబుల్ బెడ్ రూంలో పెండింగ్ పనులు మంచినీరు,కరెంటు,సెప్టిక్ ట్యాంక్ పనుల కోసం దాదాపు మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ అయి టెండర కూడా పూర్తి కావడం జరిగింది.అయితే కరెంటు పనులకు సంబంధించి ఇప్పటికీ టెండర్ పూర్తి కాలేదు అని ఇంజనీరింగ్ అధికారులు తెలపడం జరిగింది.వాటిని కూడా వెంటనే పనులు మొదలుపెట్టి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేసి,అతి తొందరగా లబ్ధిదారులకు ఇవ్వాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ ఇండ్ల కోసం పట్టణంలోని రెంట్ ఇండ్లలో ఉంటున్న పేద వారందరూ కూడా ఎదురుచూస్తున్నాం.ఈ కార్యక్రమంలో జే.రాజు,సత్యనారాయణ వకీల్,రామ్ చందర్,నయీమ్,ఇర్ఫాన్, మహేష్ లు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మండలాలకు చేరుతున్న ఏకరూప దుస్తులు వస్త్రం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాబోయే 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అందజేయాల్సిన ఏకరూప దుస్తులు మండలాలకు చేరుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025–26 విద్యా సం.నికి గాను జిల్లాలోని 48874 మంది విద్యార్థులకు సంబంధించిన ఏకరూప దుస్తుల వస్త్రం రెండు జతలకు సంబంధించి రావాల్సిఉందని,అందులో భాగంగా ప్రస్తుతం ఒక జతకు సంబంధించిన ఏకరూప దుస్తుల వస్త్రం జిల్లాలోని 19 మండలాలకు రెండు రోజులు వరుసగా రావడం జరిగిందని,వాటిని మండ ల విద్యాధికారుల ఆధ్వర్యంలో,మండల విద్యా వనరుల కేంద్రాల్లో భద్రపరచడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం ఒక జతకు సంబంధించి సూటింగ్ 105సిఎం,బాటమ్ 91సిఎం,షూటింగ్ 137సిఎం, ప్యాడ్ క్లాత్ మాత్రమే వచ్చిందని,ఒక జత సంబందించిన షర్టింగ్ క్లాత్ 152సిఎం త్వరలో రానుందని తెలిపారు.ఒక జత ఏకరూప దుస్తుల వస్త్రం మండలాలకు చేరుతున్న అంశాన్ని పరిశీలింవలసిందిగా జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త కి సూచించడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ,జిల్లా విద్యా శాఖ సమన్వయకర్త ప్రవీణ్ కుమార్,శనివారం రోజు నిర్మల్ అర్బన్ మండలంలో చేరుకున్న ఏక రూప దుస్తుల వస్త్రాన్ని సోఫినగర్ రెసిడెన్షియల్ పాఠశాలలో భద్రపరిచిన వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త మాట్లాడుతూ,అందరూ మండల విద్యాధికారులు తమ మండలానికి చేరిన ఒక జత ఏక రూప దుస్తుల వస్త్రంను సరిచూసుకొని,ఆయా ఎమ్మార్సీలలో భద్రపరచాలని,తర్వాత పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో,ఆ పాఠశాలకు కేటాయించబడి,మ్యాప్ చేయబడ్డ స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అందించి కుట్టించాలని ఆయన సూచించారు.ఇందుకు గాను మండలంలోని ఏపీఎం వారితో సంప్రదించి,పాఠశాలలకు కేటాయించబడ్డ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు,ప్రధాన ఉపాధ్యాయుల ద్వారా వస్త్రాన్ని అందించి,రసీదు తీసుకొని,కుట్టించవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు.వస్త్రం యొక్క పూర్తి వివరాలను వెంటనే ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ అర్బన్ సిఆర్పిలు ఫిరోజ్,గంగాధర్ లు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి సన్మానం..

**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** లక్ష్మణచందా ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రెహమాన్ మాలిక్ ను అల్లోల సురేందర్ రెడ్డి,డిసిసిబి వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్,మోహన్ రెడ్డి,కల్లెడ భూమన్న తదితరులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన పివిఆర్

ప్రజాపక్షం / ఆర్మూర్ : అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్న ఆర్మూర్ పట్టణంలోని సైదాబాద్‌కు చెందిన ఎంఏ అబ్దుల్ ముక్తదీర్‌కు రూ. 18 వేలు చెక్కును, హుస్నాబాద్ కాలోనీకి చెందిన బి. భాజన్నకు రూ. 60 వేలు చెక్కును శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి వారి కుటుంబాలకు అందజేశారు. దీంతో బాధిత కుటుంబాలు సిఎం రేవంత్ రెడ్డికి, వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సాయిబాబాగౌడ్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో హనుమాన్ శోభయాత్ర



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్ సంజీవని హనుమాన్ ఆలయంలో శ్రీ రామ మఠం వంశజులు, సంజీవని హనుమదాశ్రమం వ్యవస్థాపకులు, చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీ దివ్య సంజీవని హనుమాన్ ఆశ్రమంలో శ్రీ రామదాసి సురేష్ ఆత్మారామ్ మహారాజ్, జైరాం మహారాజ్ రాజేష్ జోషి, ధనుమహారాజ్ ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకాలు, సింధూర పూజ, శోడశోపచార పూజలతో పాటు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావార్ గంగారెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ రజిత యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, ఆకుల శ్రీనివాస్, మల్లెపూల గంగామణి, నర్సింగ్, మల్లెపూల శ్రీనివాస్, గంగప్రసాద్, నటరాజ్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందూరు అంతా హనుమయం

### శోభాయాత్రను ప్రారంభించిన ఎంపి ధర్మపురి అరవింద్



ప్రజాపక్షం/నిజామాబాద్ బ్యూరో : అయోధ్య శ్రీరాముల వారి ఆశీస్సులతో బలమైన రామరాజ్య స్థాపన ఏర్పాటు కావలని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆకాంక్షించారు. శనివారం ఉదయం వైభవంగా వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. శోభాయాత్రలో హిందూ సంఘాల నాయకులు, యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జై శ్రీరాం జై హనుమాన్ నామస్మరణతో ఇందూరు నగరం మార్మోగింది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన రెండవ శోభాయాత్ర నిజామాబాద్ కావటం విశేషం. హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమానికి ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నుడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభాయాత్రను ఎంపీ ధర్మపురి అరవింద్ శోభాయాత్ర రథానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించి మాట్లాడారు. అయోధ్య శ్రీరాముని ఆశీస్సులతో భవిష్యత్తులో తెలంగాణలో రామరాజ్య స్థాపన జరగాలని అంజన్న స్వామిని వేడుకుంటున్నామన్నా. జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సీపీ సాయిచైతన్య శోభాయాత్ర కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 1500 మ ంది పోలీసు బలగాలతో 500 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



**ఆకట్టుకున్న భారీ విగ్రహాలు**

వీర హనుమాన్, శ్రీరాముడు, దత్తాత్రేయ స్వామి, పరమశివుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్, భరతమాత భారీ విగ్రహాలు శోభాయాత్రలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నగర ప్రజలు భారీ విగ్రహాలకు ప్రత్యేకపూజలు చేశారు. విగ్రహాలను చూస్తుంటే సాక్షాత్తు దేవుళ్లు నగరంలో తమ ఇంటి ముందుకొచ్చినట్లు భక్తులు భావించారు. పొటోలు తీసుకున్నారు, సెల్ఫీలు దిగారు.

## భావితరాలకు సారవంతమైన నేలను అందిద్దాం..

### రైతులు విధిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలి : డిసిసి అధ్యక్షుడు



ప్రజాపక్షం/సోన్ : కన్నతల్లి లాంటి నేలను కాపాడుకుందాం భావితరాలకు సారవంతమైన నేలను అందిద్దాం అని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు.మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం భూసార పరీక్ష కేంద్రం,రిత్విజ ఫర్టిలైజర్‌ను శనివారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు,ఏవో వినోద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతు మట్టి పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు.నేడు మట్టి పరీక్షలు నిర్వహించిన తర్వాతనే పంటలు వేసుకోవాలని సూచించారు.భూసార పరీక్షల వల్ల భూసారాన్ని కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు.రసాయన ఎరువులను తగినంత మోతాదులో వాడుకోవాలని అన్నారు.అనంతరం భూసార యంత్రాన్ని గురించి వ్యవసాయ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేవలం ఐదు నిమిషాలలో మట్టి పరీక్షల ఫలితాలు తెలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు అశోక్ కుమార్,ప్రగతి,అంబాజీ,కాంగ్రెస్ నాయకులు గడ్డం స్వామి పెద్ద లక్ష్మణ్,రామ్ రెడ్డి,రాజనర్సింహారెడ్డి,తోట సాయన్న,రొడ్డ రాజేశ్వర్ గజ్జల గంగాధర్,అమృత్ రాజ్ నిర్వాహకులు బొండ భోజన్న,కొండ రవి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 25 వరకు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ జయంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవాల జిల్లా కన్వీనర్ సాల్లీ రమేష్ అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఏప్రిల్ 13 నుండి 25 వరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వారోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.13న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాల ప్రదర్శన,అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేపట్టి,14న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి రాజ్యాంగ పీఠిక సామూహికంగా చదవాలని కోరారు.విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకత వివరించాలని విద్యావేతలతో సెమినార్లు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్,రాష్ట్ర నాయకులు అయ్యన్న గారి భూమయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మరాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడెపు సుధాకర్,దశరథ పోశెట్టి,పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయి,ఆకుల కార్తీ క్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు కూలీ డబ్బులు విడుదల చేయండి

### సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్



ప్రజాపక్షం/నిజామాబాద్ బ్యూరో : ఉపాధిహామీ పథ కంలో పని చేస్తున్న కూలీలకు కూలీ డబ్బులను విడుదల చేయాలని న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బాలయ్య డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామ ఉపాధిహామీ కూలీలను శనివారం న్యూడెమోక్రసీ నాయకులు కలిసి మాట్లాడారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలు మాట్లాడుతూ 10 వారాలుగా కూలీ డబ్బులు రావటం లేదని వివరించారు. వారం వారం చిట్టీలను అందించడం లేదని తెలిపారు. అధికారులను అడిగితే ఆఫీస్‌లో పేపర్లు లేవని చిట్టీలు ఇవ్వటం కుదరదని చెబుతున్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కా నిండని మాకు ప్రభుత్వం ఇంతవరకు డబ్బులు జమ చేయలేదని అధికారులు పట్టించుకున్న పాపన పోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తక్షణమే కూలీల డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూమేష్, ఎల్లయ్య, గంగాధర్, జాకీర్, గులాంహుస్సేన్, నర్సయ్య, కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ఆర్మూర్ మండలంలో

ప్రజాపక్షం / ఆర్మూర్ : మండలంలోని చేపూర్, పల్లె హరిపూర్ సర్వసమాజ్ ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, హనుమాన్ బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### బోధన్‌లో మండలంలో

ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని హనుమాన్ ఆలయాల్లో ఆంజనేయ స్వామికి ఆలయాల అర్చకులు భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని మారుతి మందిరం, అభయ ఆంజనేయస్వామి ఆలయం, హనుమాన్ టేకిడిలోని ఆంజనేయ స్వామి ఆలయం, శక్కర్ నగర్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

### కోటగిరి, పోతంగల్ మండలాల్లో

ప్రజాపక్షం/కోటగిరి: నిజామాబాద్ జిల్లా కోటగిరి, పోతంగల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించా ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులను తీర్చుకున్నారు.అనంతరం ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంతో పాటు పోతంగల్ మండలం కొల్లూర్ గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించారు.

### మాక్లూర్ మండలంలో



ప్రజాపక్షం / మాక్లూర్ : మాక్లూర్ మండలంలోని గుంజిలి గ్రామం లో 12 ఫీట్ల హనుమాన్ విగ్రహాన్ని డార్లింగ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తమ యూత్ సభ్యులు అందరు కలిసి విజయవాడ నుండి మూడు లక్షల వ్యయంతో విగ్రహాన్ని కొనుగోలు చేసి శనివారం భక్తి శ్రద్ధలతో ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్దా హరీస్, గుణవర్ధన్, సుమన్, ప్రసాద్, సందీప్, నవీన్, గోపు సందీప్, శేకర్, సాయి, లక్ష్మణ్, వెంకట్రావు, కిరణ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మోర్తాడ్‌లో ఆలయాల్లో

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు గాండ్లపేట్, శెట్పల్లి, ధర్మోరా తదితర గ్రామాలలో శనివారం ప్రజలు హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగి నిర్వహించారు. మోర్తాడ్ గ్రామంలోని రెండు హనుమాన్ మందిరాలతో పాటు అయోధ్య నగర్ కాలనీలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంతకు ముందు హనుమాన్ ఆలయంలో భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం గ్రామాల్లో హనుమాన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు.

### ఎడపల్లి మండలంలో

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండలం జాన్కంపేట్, ఠాణాకలాన్, కుర్నాపల్లి, మంగళ్‌పహాడ్, పోచారం, అంబం, జైతాపూర్, ఏఆర్పీ క్యాంప్, ధర్మారం, వడ్డేపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాల వద్ద భక్తులు తాకిడి కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ జన్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీత్రిలింగ రాజరాజేశ్వరస్వామికి రుద్రాభిషేకం

ఎమ్మెల్యే మక్కన్‌సింగ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం మండలం జనగామ గ్రామంలోని పురాతన శ్రీత్రిలింగ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. హనుమన్ జయంతి పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన రుద్రాభిషేకం, పూజాది కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతిమణీ మనాలి ఠాకూర్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. రామగుండం నియోజవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనను ఆశీర్వదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో పోటెత్తిన భక్తులు



**ప్రజాపక్షం / ధర్మపురి :**ధర్మపురి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ భక్తులతో పోటెత్తింది. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న భక్తులంతా ధర్మపురి లక్ష్మి నర్సింహా స్వామిని దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వ రకు భక్తులతో నిండిపోయంది. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. అదే విధంగా హనుమాన్ వాడలోని హనుమాన్ దేవాలయంలో మహేంద్ర సంఘం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు.
**భక్తులకు అన్నదానం:** చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ధర్మపురిలోని హనుమాన్ భక్తజన మండలి ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం చేశారు. అదే విధంగా సానిక రైస్‌మిల్లు ఆవరణలో అక్కెనపల్లి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వందలాది మంది హనుమాన్ భక్తులకు అల్పాహారం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / ధర్మపురి :** మండలంలోని నక్కల పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలో ఉన్న వారంతా వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ హోదాలో ఉండిపోయారు. 200708 విద్యా సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులంతా ఇదే పాఠశాలలో కలిసి తమ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులు దాసరి భీమయ్య, బాలే రత్నాకర్, శారద, లక్ష్మ ణ్, గంగన్నలను పూర్వ విద్యార్థులు వారికి పాదాభివందనం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ సమతా ర్యాలీ విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/రామగుండం :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న దళిత యువ జన ఐక్యవేదిక ఆధ్వర్యంలో రామగుండంలో చేపట్టనున్న అంబేద్కర్ సమతా ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ రామగుండం పట్టణంలో శనివారం నాయకులు గోడపత్రికలను ఆవిష్కరించారు. ర్యాలీలో పాల్గొని ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యతను చాటి రాజ్యాంగాన్ని పరిరక్షికుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్, తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్, సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జూల రాజేష్, నాయకులు ఆరుముళ్ల సదానందం, కాలువల మహేందర్, సదానందం, బింగి రవి, రాములు, అంజయ్య, శంకర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించింది

బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో బూత్ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. బూత్ కమిటీ సమావేశం నిర్వహించి బిజెపి జెండాలతో కార్యకర్తలతో ఊరేగింపు నిర్వహించారు. అంగన్‌వాడీ సందర్శన, హనుమాన్ దేవాలయంలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసిన అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని నిలువరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. బిజెపి ఆవిర్భావ వారోత్సవాల మండల కన్వీనర్ మట్ట పవన్ రెడ్డి, కనగర్తి ఇంచార్జి ఉప్పు దుర్గయ్య, ఉప్పుల శ్రీనివాస్, బండి సాంబరాజు, బండి రాజు, మట్ట అరవింద్ రెడ్డి, బండి ఐలయ్య, బుర్ర మల్లయ్య, కంచం సుధాకర్, రామంచ సంపత్, మట్ట ప్రణీత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో గల పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్ లో గత 7 సంవత్సరాలుగా వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పని చేస్తున్న ఉప్పరి మధుమోహన రావు తన ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా చిల్వకోడూర్ సబ్ సెంటర్లో ,వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా,జిల్లా సంక్షేమ శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ)డాక్టర్ బోనగిరి నరేష్ పాల్గొని మధుసూదన్ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిన సేవలు గ్రామాల్లో మరువ లేనియని కొనియాడారు. గ్రామ మాజీ సర్పంచ్ కందుకూరి రవీందర్ తన ప్రసంగం లో మధుమోహన్ సేవలను గుర్తు చేసుకుంటూ బావోద్వేగం కిలోనై కంట తడి పెట్టుకున్నారు.తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ స్టేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా. బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. మనీషా, టి ఎన్ జి వి ఏ ప్రెసిడెంట్ పూర్ణ చందర్, జగిత్యాల టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్స్ రామకృష్ణ, తిరుపతి గౌడ్, శ్రీప్రియ, రవీందర్ లు పాల్గొన్నారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి పారా,వెటర్నరీ స్టాఫ్, మండలం నుంచి స్టాఫ్ఇక్బాల్ ,సంధ్య ,రవీందర్, నరహరి ,నర్సయ్య ,నిశాంత్,శంకరమ్మ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి శకటోత్సవం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల కేంద్రంలో ఈ నెల 4 నుండి 20 వరకు జరిగే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి (జాతర) బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత ప్రధాన గట్టం శకటోత్సవ కార్యక్రమం శనివారం ప్రశాంతంగా ముగిసింది.ఈ సంధర్భంగా భక్తులు ఎడ్ల బండ్లు,వాహనాలను తోరణాలతో అలంకరించి గోవిందా... నామ స్మరణ చేస్తూ స్వామి వారి గుట్ట చుట్టు ప్రదక్షిణలు చేశారు.ఉత్సవాల్లో మేక పోతుల బండి ఆకర్షణగా నిలిచింది.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,వివిధ ప్రజా సంఘల నాయకలు ,ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**ప్రజాపక్షం/కొండపాక:**రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను చేపట్టినట్లు డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు.కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శనివారం సంవిధాన్ యాత్ర నిర్వహించి ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బా ధ్యత అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కా ంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడన్నా రు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాటు పడుతుందన్నారు.బిజెపి కబంధహస్తాల నుంచి దేశాన్ని కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ సంవిధాన్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షుడు చిట్టి దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, హౌసింగ్ కా ర్పొరేషన్ మాజీ చైర్మన్ ,తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర




**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రను శనివారం చేపట్టారు. పట్టణంలోని పుర వీధుల గుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ కొనసాగించారు. అనంతరం మజిద్‌కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇసంపల్లి అంజుల్, మహ్మద్ ఉస్మాన్‌షరీఫ్, ఎండి.సలీంబేగ్, బొద్దుల శంకర్, ఎండి.మోయిన్, ఎండి.అఫ్సర్, సిరిశెట్టి సతీష్‌గౌడ్, సాధు రమేష్, బందారపు బుగ్గరాములుగౌడ్, ఓదెల రాజమౌళి, సుధగోని సతీష్‌గౌడ్, పల్లికొండ రాజేష్, ఈదునూరి వెంకటస్వామి, నామాల కుమార్, కలవేణి చందు, కునారపు ప్రేమ్‌కుమార్, ఎండి.అత్తర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని పలు హన్‌మాన్ దేవాలయాల్లో హన్‌మాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. పట్టణంలోని శనివారం కోర్కెలు తీర్చి పాటి మీద హన్‌మాన్ దేవాలయంలో రావిచెట్టు, వేపచెట్టు కల్సి ఉండటం నేడు శనివారం పౌర్ణమి కావదంతో విశేసభావించి భక్తులు ఉదయం ను ండే అధిక సంఖ్యలో పాల్గోని వారి మొక్కులు చె ల్లించుకున్నారు. తోలుత నవగ్రహ పూజ అనంతరం హన్‌మాన్ ప్రదక్ష ణలు చేసి మొక్కులు చెల్లి ంచుకున్నారు. అనంతరం దేవాలయంలో ఏ ర్పాటు చేసిన యజ్ఞహోమంలో పాల్గోన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎన్టీఆర్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల బీసీ కాలనీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పాఠశాలలో వ్యాసరచన, చిత్రపటాల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల శంకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని, అంబేద్కర్ వీ ధి దీపాల వెలుతురు క్రింద చదువుకున్న గొప్ప నాయకుడు, అనేక ఒడితోడుకులు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి కులమత వర్గాలతో సంబంధం లేకుండా దేశంలోని అందరికి అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలని కృషి చేశారు.అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త న్యాయ కోవిదుడు, రాజ నీ తిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ పుట్టిన రోజున ఆ మహనీయుని ఆశయ సా ధనకై పునరంకితం అవుదామన్నారు.